
**28 సంవత్సరాలు.**

**28 సంవత్సరాలయింది సూర్యోదయాన్ని చూడక.**

**ఒక జీవిత కాలంలో 28 సంవత్సరాలు చాలా ఎక్కువ సమయం. అవును. చాలా చాలా ఎక్కువ. మానవుని జీవితంలో... 25 సంవత్సరాల వయస్సుకు ముందు బాల్యం, యవ్వనం. 50 తరువాత వార్ధక్యం. మొదట అనుభవం వుండదు. కాని శక్తి వుంటుంది. తరువాత అనుభవం వుంటుంది. కాని శక్తి వుండదు. కాని 25 నుండి 50 లోపు.... అంటే ఆ 25 సంవత్సరాలు... మహోత్కృష్టమయినవి. అక్కడ శక్తి వుంది. అనుభవం కూడా. ఆవేశం ఆలోచనా... వివేకం విజ్ఞానం. ఆ సమయంలో ప్రతి మానవుడు.. ఒక శక్తి ముద్ద.**



# కన్నీళ్లు

ఎస్. రజనీకాంత్

నీవెక్కే బస్సు నీకు తెలియదనుకో... అక్కడ ఆగి వున్న వెయ్యి బస్సుల్లో ఏదీ నీ బస్సో తెలియక ఎంత అవస్థ వుంటుంది? ఎంత ఆరాటం? నీ కళ్లు ఎంత వెతుకుతాయి? నీ కాళ్ళలో వణుకు పుడుతుంది వెతికే అలసటలో... దానిలోనుండి కోపం... ఆవేశం... ఇంకా ఎన్నో నీలో కొన్ని లక్షల సంవత్సరాలనుండి అణుచుకున్న 'ఆస్తులన్నీ' బయటపడతాయి. ఆ వెయ్యి బస్సుల వేపు నీవు పరుగుపెట్టాల్సి వస్తుంది. అంతలో ఏదయినా బస్సు బయలుదేరితే... అది నీవెక్కే బస్సేననుకుని ఎంత ఏడుస్తావో. ఆదే... నీవెక్కే బస్సు నీకు తెలుసనుకో... నీ హృదయ స్పందనా లయలను నీవు దర్శించవచ్చు. ప్రశాంతత. అక్కడ పరిపూర్ణమయిన ప్రశాంతత.

ప్రతి మనిషి జీవితంలో ఇలాంటిదేదో సంభవిస్తున్నట్లుంది నా జీవితంతో సహా... ఎందుకీ ఆదుర్దా? ఎక్కడికీ పరుగు? దేనికోసం? నాకు తెలిసింది. ఆహా నాకు తెలిసింది. నాకు జవాబు దొరికింది. చాలా ఆలస్యంగా... నా బస్సు నాకు దొరికింది. ఇక ఈ ప్రయాణంలో ఒత్తిడికి తావేలేదు. ఒక రోజు నాకు తెలిసింది. నాకు జ్ఞానోదయం అయింది.'

28 సంవత్సరాలు.

28 సంవత్సరాలు కోల్పోయాను.

పరమ సత్యాన్ని దర్శించడానికి 'కోల్పోవడం' చాలా అవసరం. 28 సంవత్సరాలు చాలా తక్కువ.

ఉదయం ఎపుడో 10 తరువాత నా కళ్లు తెరుచుకునేవి. నా నోటి వాసన నేనే భరించలేకుండా వుండేది. ముందు రోజు రాత్రి నా కడుపులోకి పంపించిన మందు, చికెనూ...మటనూ... గ్రీన్ పీసూ... బిర్యానీ... ఒక జర్దా కిళ్లీ.... అవన్నీ కలసిపోయి... పులిసిపోయి వస్తున్న ఆ వాసన.... నా నోటివాసన. నేను లేచేసరికే నా భార్య పిల్లల్ని బళ్లకు పంపించేసి... వంట పూర్తిచేసుకుని టీవీ చూస్తూ కాలక్షేపం చేస్తుంటుంది. లేచి వస్తున్న నన్ను చూసి... తల తిప్పకుండానే 'ముఖం కడుక్కు రండి... కాఫీ ఇస్తాను' అంటుంది. నా మబ్బు కళ్ళు నలుపుకుంటూ... ఆవులిస్తూ... గెడ్డం గీక్కుంటూ... మెల్లగా బాత్‌రూమ్‌లోకి అడుగుపెట్టి, ఒకేసారి... అన్ని పనులూ పూర్తిచేసుకుని వచ్చేవాడిని.

టవల్ చుట్టుకుని, తడిసిన తలతో దేవుని గదిలోనికి వెళ్ళి ముఖానికి బొట్టు పెట్టుకుని, ఓ నమస్కారం పెట్టేసి నాగదిలోనికి వెళ్ళి బట్టలేసుకుని బయటకు వచ్చేవాడిని. అంతలో నా భార్య అల్పాహారం డైనింగ్ టేబుల్ మీద సిద్ధంగా పెట్టి వుంచేది. నాలుగు ముక్కలు నోట్లో కుక్కుకుని (నాకు ఆ సమయంలో సరిగ్గ ఆకలి అయేదికాదు. మా ఆవిడ కోసం ఇష్టంలేకపోయినా తినేవాడిని) నీళ్లుతాగేసి నాజేబు తడుముకునేవాడిని... బండి తాళం చెవులకోసం.

బండిని బయటకు తీసి.. కిక్ కొట్టేముందు ఓ సారి మొక్కి (ఎందుకు మొక్కుతానో తెలీదు. యాక్సిడెంట్ అవుతుందేమోనని భయం చేత కాబోలు) బయలుదేరుతుంటే గేటు బయట మా ఆవిడ... 'వీడు వెళితే గేటువేసుకుందాం' అనేవిధంగా ముఖంపెట్టి, గోడకానుకుని నిలబడి మొక్కుబడిగా చేతులూపేది.

నేను బండి తోలుతున్నానంటే నాకు ఒక్కోసారి నమ్మబుద్ధి అయేది కాదు. నా మెదడులో సవాలక్ష ఆలోచనలు తిరుగుతూండేవి. నా మెదడు ఓ పిచ్చి కోతి. ఏమిటేమిటో ఆలోచిస్తుంటుంది. అది ఎలా వెళుతుందో అర్థం అయ్యేది కాదు. మా ఇంటి నుండి ఆఫీస్ 4 కి.మీ... పది నిమిషాల ప్రయాణం. మెయిన్‌రోడ్డు దాటి ఎడమకు తిరిగి కుడికి తిరిగితే అక్కడ ఓ పాన్ డబ్బా వుంటుంది. అక్కడ నేనాపేసరికే వాడు ఓ జర్దాకిళ్లి కట్టి రెడీగా వుంచుతాడు. వాడికో చిరునవ్వుపడేసి పాన్ ఒడుపుగా నోట్లో కుక్కుకుని... ఓ నిమిషంలో ఆఫీస్‌లో పడేవాడిని.



అదో గవర్నమెంట్ ఆఫీస్. అక్కడ ఎలాంటి పని జరుగుతుందో చెప్పడం అనవసరం. లోపలికి వెళ్తూ కనిపించిన నా కొలీగ్స్ అందరికీ... హాయ్‌గా, హలోలూ చెప్పేసి...సీనియర్‌లకు నమస్తేలు పెట్టేసి... ఆడవాళ్లకు చిరునవ్వులు విసిరేసి.. మూలకు ర్యాక్‌ల్లో అడ్డదిడ్డంగా పడేసిన ఫైల్‌ల మధ్య నా కుర్చీలో వెళ్ళి కూలబడేవాడిని. అప్పటికి సమయం పదకొండు.

అటెండర్ అనసూయమ్మ టీ నాముఖాన పడేసి... 'సార్... దీపాలి వస్తుంది. మరేమయిన వుందా...' అంటూ నసుగుతూంటే తలగో క్కుంటూ... 'ఆ..ఆ.. చూస్తాలే...ఫో' అంటూ నేను పనిలో పడిపోయేవాడిని. (తను రోజూ ఏదో సాకుతో నా దగ్గర డబ్బు తీసుకునేది)

ఆఫీస్ ఎపుడూ కళకళలాడుతూ వుండేది. వచ్చి పోయేవాళ్లు... బాధితులు... పైరవీ కార్లు. నాకు వాళ్ల సమస్యలతో పెద్ద పనిలేదు. కానీ ఏమయినా చేతిలో పడ్డాయా లేదా? అంతే... అంతకు మించి వాళ్లతో నాకే విధమయిన సంబంధం ఏమీలేదు. అవసరమూలేదు.

మధ్యాహ్నం ఒంటిగంట తరువాత అందర ఎవరి లంచ్ బాక్సులు వాళ్లు ముందు పెట్టుకుని గత కొన్ని సంవత్సరాలుగా ఏం మాట్లాడుకుంటు న్నామో అవే మాటలు.. అప్పారావ్ గారు 'ఏంసార్? ఎవరయిన మీ బెంచీ కింద చేయిపె ట్టాడా ఇవేళ?' అంతలో బాల్లింగం... 'లేదు సార్... మరి మీ జేబులో పిట్టలు వాలాయా? అంటే... మరొకాయన.. 'ఎందుకో ఈ రోజు ఎగస్ట్రాలు ఎక్కు వగా రాలేదు. ఏమయినా పండగల సీజనా సార్? ఇలా.... అందరి మాటలు డబ్బుగురించే. నావి కూడా. డబ్బు... డబ్బు..డబ్బు. ఇది మనిషి జీవి తంలో అంతగా మమేకమయిన ఒక 'విషయం, విషం.'

భోజనం చేసి ఎవరికిష్టమైన దాన్ని వాళ్ల అనుభ వించి (పాన్లు, సిగరెట్టులూ.. ఒక్కలూ పోకలు ఇలాంటివి) మళ్లీ కుర్చీల్లో కూలబడేవాళ్లం. నాకు ఇంకో పెద్ద పని వుండేది. టూత్‌పిక్ తో పళ్లు శుభ్రప రుచుకోవడం. మళ్లీ పని. నాలుగున్నరకి అనసూ యమ్మ టీ తో హాజరు. ఆరుగంటలకు ఆఫీస్‌లో పని ముగించుకుని అంతా బయట పడేవాళ్లం. దగ్గ రలో ఓ టీకొట్టులో కూర్చుని ఇక లోకాభిరామా యణం. ఎవరికిష్టమయిన విషయం వాళ్లు మాట్లా డేవాళ్లు. నిజానిజాలతో సంబంధంలేకుండా.

సినిమా తారలకి వస్తదా సార్... నాకయితే డౌటే... అని ఎవరో అంటే... 'ఏంటిది?' అని మరొ కడు... అందరూ ఒకటే నవ్వు నేను గమనించే వాడిని, నాతో సహా ఎవ్వరి నవ్వు లోనూ నిజమ యిన 'నవ్వు'లేదు. అందరిలోనూ నిరశామేఘాలు

స్పష్టంగా కనిపించేవి. ప్రతి మాటలోనూ నిరాశ, నిస్పృహ ధ్వనించేది. అంతలో టీ వస్తే... ఒకాయన 'టీ అంత బాలే కద సార్?' అంటే... ఇంకో ఆయన 'నాకయితే నచ్చిందబ్బా. ఏదో తాగాలె... అనే వాడు. తలకాయ అదోలా వూపుతూ. అంతలోనూ మరొకాయన కల్పించుకుని 'రెండు రూపాయల కింత కంటే ఏమొస్తది సార్? నాట్ బాడ్' అని... ఇలా నేను ఏదో అనేవాడిని... ఏదేమయినా ఆ మాటల్లో 'పస' లేదు. చిన్న చిన్న డిస్పోజబుల్ గ్లాసెస్‌ని నలిపి అటు పడేసి బయలుదేరేవాళ్లం మా వాహనాలు దగ్గరకు... అంతలో ఒకాయన....

సార్ ఇంక ఇంటికి బోయేదేనా.. ఏమయినా... (నసుగుతూ.. సాగతీస్తూ...) వుందా చల్లగ పుల్లగ' అనేవాడు. అందరం ఒకరిముఖాలు ఒకరు చూసుకుని మళ్లీ నడక సాగించే వాళ్లం. అంతలో మరొకాయన... 'రెండు పెగ్గుల కంటే ఎక్కువయితే నేను రానబ్బా. మీరేమన్న అనుకోండి...' అనేవాడు. అంతలో మరొకాయన 'ఆ మరీ సుకుమారమయిపాయె సార్... అట్లాంటప్ గానీ అందరికంటే ఎక్కువ గ్రోలేది నీవేపటుగాని' అన గానే అందరూ నవ్వులు. నిజానికి అందరి ఇంటెన్షన్ అదే. తాగడం అవసరం. ఏదో ఒక స్థాయిలో అందరూ వ్యసనపరులే. ప్రతి సాయంత్రం, గత కొన్నేళ్లుగా ఆలా మాట్లాడుకోవడం అలవాటయిపోయింది. కలసి అయినా... ఒంటరిగా అయినా... తాగడం మాత్రం కామన్ ఫ్యాక్టర్. నాకయితే తాగని రోజు నిద్ర రాదు. నేను నిద్రపోవడానికి తాగుతున్నానని ఎన్నిసార్లు నన్ను నేను సమాధాన పరుచుకున్నానో.. మబ్బు పెట్టుకుంటానో. వాహనాల దగ్గరకు వెళ్లి.... ఆరోజు వసూలుచేసిన దొంగ డబ్బును పంచుకుని... రైట్ సర్... అక్కడి కొచ్చేయండంటూ.. అంటూ ఒక్కొక్కరుగా వెళ్లి పోయేవాళ్లు.. ముందూ వెనకా.. మందు కోసం.

నావరకు నేను, అన్నీ బ్రాండ్లూ టేస్ట్ చేసాను. వాటి టేస్ట్‌లో కొద్దిగా తేడా వుంది. కానీ మత్తులో ఏ తేడా లేదు. మూడు పెగ్గుల తరువాత... నాకు ప్రపంచం సస్యశ్యామలంగా కనిపించేది. మేమెళ్లే బార్ అండ్ రెస్టారెంట్ పేరు అమృత బార్ అండ్ రెస్టారెంట్. నేను అనుకునే వాణ్ణి చాలాసార్లు... వాటే నేమ్ అని. ఇక్కడ ఓ విషయం నాకు గుర్తువస్తుంది. నాకు అమ్మాయి పుట్టినపుడు... నా భార్య నాతో 'చంటి దాని పేరు అమృత అని పెడదామండీ బాగుంటుంధి' అంటే ఎంత కోప్పడ్డానో అవసరం లేకున్నా... ఎందుకో నా హృదయం ఒప్పుకోలేదు. అమృత అనే పేరు తలచుకుంటే నాకెందుకో ఇప్పటికీ గిల్టీగా అనిపిస్తుంది.

ఎవ్వరికి కావలసినంత వాళ్లు తాగి... ఇష్టమున్నది వాగి... వాడిచ్చిన బిల్లు చచ్చినట్టు కట్టి ఆపై మాకు సర్వ్ చేసిన బేరర్‌కు ఓ పదో పాతికో సమర్పించుకుని తూగుతూ... వూగుతూ... మా వాహనాల దగ్గరకు చేరేవాళ్లం. నిజంగా వాడెంత బిల్లు ఇస్తే అంత ఇచ్చేవాడిని. ఎపుడయినా నా కూతురు, 'పెన్సిల్ కొనుక్కుంటాను డాడీ' అని అడిగితే పది ఇచ్చి మళ్లీ లెక్క అడిగేవాడిని. అదీ నా పరిస్థితి. ఎంత స్వార్థం. నా లోకి మందు ఇంకిన తరువాత నాకింక ఎవరితోనూ పనిలేదనిపించేది. బండి స్టార్ట్ చేసుకుని ఎలాగోలా ఇంటికి చేరేవాడిని.

నా భార్య నా కొరకు ఎదురు చూడ్డం ఎపుడో మానేసింది. మొదట్లో ఎదురు చూసేది. నేనే వద్దన్నాను. అయినా ఆ స్థితిలో నేనేమీ పట్టించుకునే స్థితిలో వుండను. గేటు తీసుకుని ఇంట్లోకి వచ్చి నా గదిలోకి వెళ్లి నిద్రలోనికి జారుకునేవాడిని. అప్పుడు సమయం 12 గంటలకు ఆటో ఇటో వుంటుంది. మళ్లీ వుదయం నిద్ర లేచేసరికి సమయం పది. నేను లేచే సరికి కనిపించే దృశ్యాల్లో పెద్దగా ఏ మార్పూ ఉండేది కాదు.. నా భార్య టివి చూస్తుండడం.. ముఖం కడుక్కురమ్మని చెప్పడం... టీ కలిపివ్వడం.... షరా మామూలే...

ఇలా జీవించడం (ఇది జీవించడమా?) అలవాటయిపోయింది 28 సంవత్సరాలయింది. ఈ జీవన విధానం నాకు నిజంగా సంతృప్తి నిచ్చుంటే నేనసలు ఇదంతా వివరించేవాడినే కాదు. కానీ, నేనేదో కోల్పోయానన్న భావన... కోల్పోతున్నాన్న భావన.. కానీ ఏం కోల్పోతున్నానో తెలీదు. అలాంటి పరిస్థితిల్లో ఒక రోజు... ఏ ప్రయత్నం లేకుండానే తెలిసిపోయింది. ఏది సత్యమో, ఏది శాశ్వతమో తెలిసింది. అదంతా నాకు నేనుగా తెలుసుకోలేదు. అది సహజంగా జరిగింది.

అదెలాగంటే...?

ఓ చిన్న టపాసు మీ ప్రక్కనే పేలిందనుకోండి. కాసేపు చెవులు కీసుమంటాయి. అదే ఓ ఆటం బాంబు పేలిందనుకోండి. మీ చెవులు శాశ్వతత్వాన్ని పొందుతాయి. అవి వినే స్వభావాన్ని కోల్పోతాయి. ప్రతి ఒక్కరికీ చిన్న చిన్న అనుభవాలు, భావప్రాప్తులు, అనుభూతులు ఎన్నో జీవితంలో సంభవిస్తాయి. అవి ఎంత హృదయంలోనికి నేరుగా చొచ్చుకుపోతే అంత ఆనందం లేదా బాధ కలుగుతుంది.

***

ఆ రోజు మంగళవారం. అంతకు ముందురోజు తాగిన మత్తు ఇంకా దిగలేదు. ఎప్పటిలాగానే లేచి, స్నానం చేసి, తిని, ఆఫీస్‌కు బయలుదేరాను. అలా రోడ్డు ఎక్కానో లేదో... వర్షం ప్రారంభమైంది. కుండపోతగా మారింది. అందరూ పరిగెత్తి దుకాణం ముందు, రోడ్డు పక్కనున్న చెట్లకింద తల దాచుకున్నారు. కాని నేను ఆగలేదు. స్కూటర్‌పై వెళ్తూనే ఉన్నాను. వర్షమంటే చిన్నప్పటి నుండి నాకు పడదు. వర్షంలో తడిసే వాడిని కాదు. ఆ రోజు మాత్రం వెళ్తూనే ఉన్నాను. మా ఆఫీస్‌కి వెళ్లే దారి వాన నీటితో మూసుకుపోవడం అటువేపుగా వెళ్లే కొందరు వాహన చోదకులు వాటిని అక్కడే నిలిపి

కవిత



# రావిచెట్టులో వేపచెట్టు

చవితీ ఇదే రోజు
వినాయక విగ్రహాలూ పిల్లల సంబరాలూ
మైకులూ పాటలూ గెంతులూ స్లోగన్లూ
బుడ్డ పోరగాండ్ల నుదుట కాషాయం రిబ్బన్లూ
జై బోలో గణేష్ మహరాజ్‌కి... జై
గణపతి పప్పా మోరియా
మల్లీ కిట్టూ సన్నీ చిట్టూ హుషారుగా...
రంజానూ ఇదే రోజు
కొత్త బట్టలూ అత్తరు సెంట్లూ ఈ దీ డబ్బులూ ఖైరాత్ చిల్లరా
వేలాది మందితో ఈద్గాలో ఈదుల్ నమాజ్
ఈద్ ముబారక్ లూ బెలూన్లూ దోస్తులూ
నెత్తిన తెల్లనీ ఆకుపచ్చనీ టోపీలూ
అమన్ హమీద్ సమీన జుహెద ఉత్సాహంగా . . .
వినాయక పూజ రంజాన్ నమాజ్ ఖతమ్
అలాయి బలాయి అప్పాలు పప్పాల హడావిడి
అమన్ మకాన్లో రిబ్బన్లు షీర్ కుర్మా తాగి
మల్లిక్ ఇంట్లో టోపీలు కుడుములు తిని
ఆ ఈ బుడంకాయలన్నీ కలసి
కేరింతల్లో ఆడుకుంటూ ఉరుక్కుంటూ....
హమారి జిందగి పీపల్‌మే నీమ్

2

ఏటేటా హుస్సేన్ ఖాయంగా తిరుమల దర్శనం
బాషా మిత్ర బృందానికి సమయం చిక్కితే శ్రీశైలానికే
వ్యాపారం బాగుకు వెంకటరావు మొక్కు కస్మూరు దర్గానే
సైతాన్ను పారదోలే విజయ్ మెడలోని తావీజు
లాలాపేట్ తఖియుద్దీన్ బాబా కట్టిందే
సైదమ్మ ను పట్టిన దెయ్యానికి
వీరయ్య వేపమండలంటే హడల్
పేద సత్యవతి చంటి పిల్లల
జ్వరానికీ భయానికీ ప్రతి రోగానికీ
సూర్యాపేట్ ఛోటీ మజీద్ తావీజులే
నిద్రలో ఉలిక్కిపడే రామారావుకు మందు
రహీమ్ చాచా కట్టే తాయిత్తే
యాటతో లారీలో బంధుమిత్రుల్తో
ఫలక్‌నుమా జంగయ్య హమేషా చేసే
కందూర్ న్యాజ్ ల దర్గా జహంగీర్ పీర్లే...
హమారి జిందగి పీపల్‌మే నీమ్

-బా రహమతుల్లా
సెల్ 9490806022

వేసి వర్షం ఎపుడు తగ్గుతుందా... అని ఎదురు చూస్తూ, వణుకుతూ నిలబడ్డారు. మా ఆఫీస్‌కు వెళ్ల డానికి మరో దారి వుంది. కాని కొంచం తిరిగి వెళ్లాలి. పరవాలేదనుకుని నేను స్కూటర్‌ను అటు వేపు పోనిచ్చాను. ఎందుకో తెలీదు కానీ... ఆ వర్షం, ఆ చినుకులు నా నెత్తి మీద పడుతూ వుంటే తేనెటీగలు వాటి పదునైన ముళ్లతో గుచ్చుతున్నట్లు నిపించింది. నాకు తెలియకుండానే చాలాసార్లు నా ముఖాన్ని ఆకాశంకేసి ఎత్తి చూసాను. (అలా ఎపుడూ నా జీవితంలో చేయలేదు). అలాగే కొన్ని చక్కర్లు కొట్టి ఆఫీస్‌కు వెళ్లాను. తడిసిన బట్టలతో వెళ్లిన నన్ను అందరూ తేరిపార చూసి.... నవ్వుతో... వెక్కిరిస్తో.. పలకరిస్తో నావేపు చూసారు. నేను వాటికి స్పందించలేదు.

అనసూయమ్మ నన్ను చూసి... 'అయ్యో... ఎన్నడూ లేంది ఇయాల సార్ తడిసి ముద్దయి వచ్చిండు' అంటూ ఒక టవల్ ఇచ్చింది. తుడుచు కుని కుర్చీలో కూలబడ్డాను. ఇంకా వర్షంలో తడి సిన అద్భుతమైన అనుభూతి ఆవిరయిపోలేదు. ఓ ఫైలు ముందేసుకుని కూర్చున్నాను. కొన్ని నీళ్ల చుక్కలు ఆ పేజీలపై పడ్డయి. ఇంకా నెత్తి ఆరలేదే మోననుకుని అక్కడే పక్కన పెట్టిన టవల్‌తో మళ్లీ పొడిగా అయ్యే వరకూ తుడుచుకున్నాను. ఆ కాగితం పైన పడ్డ నీళ్ల చుక్కల్ని అక్షరాలు పోకుండా టవల్‌తో అద్ది తుడిచి వేసాను. హమ్మయ్య అను కుని... మళ్లీ ఫైల్ ముందేసుకున్నాను. మళ్లీ నీళ్ల చుక్కలు జారిపడ్డాయి. మళ్లీ వంగి టవల్ తీసుకుం టుంటే.. నా పక్క కుర్చీ ఆయన గమనించి... 'సార్. ఆ పడే నీళ్లు మీ తల మీదివి కాదు. మీ కళ్ల వెంబడి కారుతున్నాయి' అన్నాడు. ఆశ్చర్యపోయి తడిమి చూసుకుంటే... నిజమే. అవి కళ్ల నీళ్లే. ధారగా కారడం మొదలుపెట్టాయి. మరో కొలీగ్... 'ఆ... ఏదో నలక పడుంటది సార్... గట్టిగ ఓసారి వూదించుకోండి' అని సలహా పడేసి ఆయన పనిలో పడిపోయాడు.

వుఫ్‌ఫ్‌ఫ్...వుఫ్‌ఫ్‌ఫ్..అనసూయమ్మ వూదింది. 'అదేంది సార్ వింతగుంది. కళ్లల్ల ఏదన్న పడితే కళ్లు ఎర్రబడాలె గానీ.. మీ కళ్లు మంచిగ తెల్లగ వున్నయి. మీ కళ్లు ఇంత తేటగ వుండడం నేనెపుడూ చూడలేదు. ఏమయినా నొప్పులు న్నాయా సార్?' అనడిగింది. లేవన్నట్లు తలూ పాను. ఇంకా ధారగా కారుతూనే వున్నాయి. ఎందుకు? ఓ అయిదునిమిషాలు ఆలోచించాను. ఒక వింత ఏమిటంటే... అసలు ఆలోచనలే లేవు. ఏదో 'బ్లాంక్'గావుంది. అనసూయమ్మ అన్నది అక్ష రాలా నిజం. నా కళ్లు ఎపుడు ఒకింత ఎర్రబడి వుంటాయి. చిన్నప్పుడు తెల్లగా తేటగా, మంచు లాగా వుండేవి. కానీ పెరుగుతున్న కొద్దీ సరయిన ఆహారపుటలవాట్లు లేక కళ్లు కాంతి విహీనంగా తయారయ్యాయి. శరీరం కొంత పటుత్వాన్ని కోల్పోయింది. ఇది అందరికీ జరుగుతుంది. కానీ ఈ రోజు నా పరిస్థితి అంతా అయోమయంగా వుంది. నా ఆలోచనకు అందడం లేదు.

కన్నీళ్లు కారుతూనే వున్నాయి. నా కళ్లను తేరిపారా చూసుకోవాలని పించింది. వెంబడే ఫైల్స్ పక్కన పడేసి.. బాత్‌రూమ్‌వేపు నడిచాను. మా ఆఫీస్ బాత్‌రూమ్‌లో ఒక అద్దం వుంది. నేను దానిలో ఎప్పుడూ నా ముఖాన్ని చూసుకోలేదు ఒక నిమిషా నికి మించి. లోనికి వెళ్లి చిలుకు వేసాను. సింక్‌మీద చేతులానించి కొంచం ముందుకు వంగి నా ముఖాన్ని అద్దానికి దగ్గరగా వుంచి అద్దంలో నా ప్రతిబింబాన్ని చూసు కున్నాను. కళ్లలో నీళ్లు ధారగా కారు తన్నాయి. కళ్లు తెల్లగా అందంగా వున్నాయి. అలాగే నా కళ్లతో నా కళ్లను చూస్తూ వుండిపోయాను. రెప్పవాల్చకుండా చూస్తున్న నా శరీరం హఠాత్తుగా వణకడం ప్రారం భించింది. మెల్లగా కళ్లు బైర్లుక మ్మాయి. అలాగే కూలబడిపో యాను.

ఎంతసేపు అలా వున్నానో తెలీదు.

నేను బాత్‌రూమ్‌కు వెళ్లడం చూసిన అనసూయమ్మ 'సార్ ఇంత సేపాయె పోయి... ఇంకా రాలేదు?' అని స్టాఫ్‌తో అని బాత్‌రూమ్ వేపు వచ్చిందట. అదే సమయంలో నేను ఆశ్చర్యంగా లేచి నిలబడ్డాను. శరీరం ఎంతో శక్తిపొందిన భావన కలిగింది. (ఇలాంటి భావన నాకెపుడూ కలగలేదు). లేచి నిటారుగా నిలబడ్డాను. అద్దంలో చూసుకున్నాను నా ముఖాన్ని, ప్రత్యేకించి నా కళ్లను. ఇంకా వర్షిస్తూనే వున్నాయి. ఏమీ అర్థం కాలేదు. కానీ... నాకేదో జరి గిందన్న ఒక బలమయిన తలపు కలిగింది. తలుపు తీసాను. అనసూయమ్మ, నా కొలిగ్స్ ఏవేవో ప్రశ్నలు సంధిస్తున్నా అవేవీ పట్టించుకోకుండా ఇంటికి బయలుదేరాను. (నేను ఉద్యోగంలో చేరిన తరువాత ఇలా అర్థాంతరంగా ఎవరికీ చెప్పకుండా ఇంటికి వెళ్లడం అదే మొదటిసారి)

నా భార్య నా వేపు ఆశ్చర్యంగా చూసింది. అంతలోనే 'ఆ కళ్లనీళ్లేమిటండీ' అని అడిగింది. నాకూ తెలీదు కనుక 'ఏమో.... ఎందుకు కారుతు న్నాయో తెలీదు. వేణ్ణీళ్లు పెట్టు... స్నానం చేస్తాను' అని తనవేపు తిరిగి... 'తగ్గిపోతుందిలే' అని లోప లికి బయలుదేరాను. నా కూతురు నా వేపు పరిగు త్తుకుని వచ్చి 'ఎందుకు డాడీ... ఏడుస్తున్నావు? మీ ఆఫీస్‌లో కొట్టారా?' అంది. ఎత్తుకుని ముద్దుపెట్టు కున్నాను. లేదు మమ్మీ... నేను ఏడవడం లేదు. అని వుత్త నీళ్లే.... మన కొళాయిలో నీళ్లు వస్తాయి చూడూ.. అలా కారుతున్నాయంతే'... మరో ముద్దు పెట్టి ఇంట్లోకి నడిచాను.

కన్నీళ్లు కారుతూనే వున్నాయి. అందరూ పడుకు న్నారు. నేనూ నా పరుపు మీదకు చేరుకున్నాను. కళ్లు మూసుకున్నాను. గాఢమయిన నిద్ర పట్టింది.

పొద్దున్నే నా భార్య కెవ్వున కేక వేస్తే అదిరిపడి లేచాను. నా పరుపంతా నీళ్లతో తడిసిపోయింది. నా కళ్లు ఇంకా వర్షిస్తూనే వున్నాయి. 'అవి కళ్లా... కొళా యిలా?' అని నా భార్య నోటికి అరచేయి దబదబా కొట్టుకుంది. నేను తననే చూస్తున్నాను. నా భార్య ఇంకా ఏదో ఏదో అంటూంది. కానీ... నా కేమీ విని పించడం లేదు. లేచి వెళ్లిపోయాను.

ఒక ప్రశ్న వుదయించింది. ఏమిటీ కన్నీళ్లు? ఎందుకిలా కారుతున్నాయి? ఎందుకు?

నా భార్య భయపడింది. ఆ భయం మా ఇల్లు నిండిపోయేలా చేసింది. చుట్టుపక్కల వాళ్లు, తెలి సిన వాళ్లూ, తెలియని వాళ్లూ, బంధువులూ.. ఇలా ఎవరెవరో నన్ను చూసిపోవడానికి వచ్చారు. రకర కాల ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు. ఆ ప్రశ్న లకు నేను సమాధానం ఇవ్వలేదు. ఇవ్వాలని పించ లేదు. ఎటయినా పారిపోవాలనిపించింది. దూరంగా....

ఏం బాబూ... ఎప్పటినుండి కారుతున్నాయి?

కళ్లేమయినా... నొప్పిగావున్నాయా?

కాస్త తేనె వేసుకోకపోయావా కళ్లల్లో.... తక్కున ఆగిపోకపోతే చూడు మరి...

కన్నీళ్లు ఉప్పుగున్నాయా.. చప్పగున్నాయా?

ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్ : 040 - 23747777, 9391999999

FREE online Registration & Free search

www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com


అమీర్‌పేట్ | నెల్లూరు
కూకట్‌పల్లి | తిరుపతి
దిల్‌సుఖ్‌నగర్ | కర్నూలు
విజయవాడ | (చెన్నయ్) టి.నగర్
గుంటూరు | బెంగుళూర్
తెనాలి | సేలం
విశాఖపట్నం | మధురై
రాజమండ్రి | వెల్లూరు
కాకినాడ | తిరుచి
ఖమ్మం | పాండిచ్చేరి
ఒంగోలు | ఈరోడ్
ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

మీ ఆయన్ని ఎక్కడా తిరగనీయకమ్మా.. అని ఏడుస్తున్న నా భార్యతో ఎవరో ఓ ముసలావిడ.. నేనేదో చనిపోయినట్టు.. నా భార్య వెక్కి వెక్కి ఏడుస్తోంది. కానీ నేనెందుకో స్పందించలేదు. లేచి నా గదిలోనికి వెళ్లి తలుపేసుకున్నాను. కానీ... నాలో ఏ ఆందోళనా లేదు... నా హృదయ స్పందన ఎంత ప్రశాంతంగా వుందో నాకు తప్ప మరెవ్వరికీ తెలీదు. కానీ ఒకటే ప్రశ్న. ఎక్కడివీ కన్నీళ్లు?

ఎప్పుడూ వస పిట్టలా వాగే నేను.. నిశ్శబ్దం లోనికి నెట్టివేయబడ్డాను.

6 రోజులు గడిచిపోయాయి. ఉదయం 5 గంటలకే లేస్తున్నాను. నిద్ర లేస్తున్న సూర్యుడు, నీలం రంగు ఆకాశం, కికిక్కికిక్కి అంటూ ఎగురుతున్న నల్ల, ఎర్ర పిట్టలూ.... పచ్చని చెట్లూ, గాలీ... కదులుతున్న చిగురుటాకులూ... అంతలో ఇదంతా నిశ్శబ్దంగా ప్రశాంతంగా గమనిస్తున్నాను. ఓ గండు చీమ నా కాలిమీదికెక్కింది. ఇది వరకయితే నేను దాన్ని దులిపి పారేసేవాడ్ని, లేదా చంపేవాడిని. ఈ సారి మాత్రం దాన్ని చూస్తూ ఉండిపోయాను. ఎంత బాగుంది. నా భుజం మీద ఒక టవల్ ఎప్పుడూ వుంచుకుంటున్నాను. కారుతున్న నా కన్నీళ్లను తుడుచుకోవడానికి. నీళ్లు కారుతూనే వున్నాయి. అనంతంగా!!!

ఆఫీస్‌కు ఓ పది రోజుల సెలవ్ పడేసాను. అందరినీ వదిలేసాను. కానీ....

మా ఇంట్లో వాళ్లు, ఫ్రెండ్స్, నన్ను వదలడం లేదు. అలజడి ఎక్కువయింది. నన్ను ప్రశ్నలతో వేధిస్తున్నారు. అన్నింటికీ నేను నవ్వుతూ తలూపేవాడిని. స్నేహితులంతా నాకు పిచ్చి పట్టిందనుకున్నారు. ఇక ఇంట్లో, నా భార్య, తన తరపు బంధువులూ... నన్ను హైదరాబాద్ తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నారు. అందరూ నన్నో రోగి కింద జమ కట్టేసారు. వాళ్లేదో ఆరోగ్యంతో వున్నట్టు. వాళ్ల ప్రజెన్స్ నాకు ఇబ్బందిని కలుగజేసింది. కానీ వాళ్లు అర్థం చేసుకోరు. ఆ ఇటిలిజెన్స్ వాళ్లకు లేదు.

ఎవరు వచ్చిన పోయినా, పరామర్శించినా, మాట్లాడినా, ప్రశ్నించినా.. ఒక్కక్షణం కూడా నా మనసు వాటి మీదకు పోవడంలేదు. నా కన్నీళ్లు నాకు వరంలా పరిణమించాయి. నా మనస్సు కన్నీళ్లపై లగ్నం అయ్యేది. నేను వాటిని గమనించేవాడిని.

కారు హైదరాబాద్ బయలుదేరింది. మా వాళ్లు ఏవేవో మాట్లాడుకుంటున్నారు నా గురించి. నా వుద్యోగం, నా భార్య భావి జీవితం గురించి, పిల్ల పెళ్లి గురించి... (అప్పటికి నా కూతురు వయసు 12 సంవత్సరాలే) ఇంకా ఏవేవో... వింటున్నాను. ఒక సాక్షిలా వింటున్నాను. నేను, నా కన్నీళ్లు హైదరాబాద్ చేరుకున్నాయి.

కామినేని హాస్పిటల్. బయల తెల్లని అంబులెన్సులూ, చనిపోబోతున్న వాళ్లూ, అప్పుడపుడే చనిపోయినవాళ్లూ, వాళ్లకై, వాళ్ల జ్ఞాపకాలతో ఒళ్లు మరచి ఏడుస్తున్న వాళ్లూ, ఇవేవీ పట్టించుకోకుండా అటూ ఇటూ తిరుగుతున్న నర్సులూ, డాక్టర్‌లూ, సిబ్బందీ.. వీటితో ఏ సంబంధంలేని నా కన్నీళ్లు.

నన్ను ఓ మూడురోజులుంచుకుని రకరకాల టెస్ట్‌లు చేసి, వాళ్లు ఓ విషయం తేల్చారు. నాకు ఎలాంటి రోగమూ లేదని, పరిపూర్ణమయిన ఆరోగ్యంతో అలరారుతున్నాననీ స్పష్టం చేశారు. మూడు లక్షలు, నేను బెంచీల కింద చేతులు పెట్టి సంపాదించిన 'కష్టార్జితం' ఆవిరయిపోయింది. నేను మౌనం గానే వుండిపోయాను. ఏదేమయినా నాకు చాలా సంతోషంగా అనిపించింది. నా భార్య దృష్టి నా మీద నుండి పోయిన డబ్బు మీదకి మళ్లింది. అంతా ఏదేదో జరిగిపోయింది. కానీ కన్నీళ్లు (ఇక వాటిని కన్నీళ్లు అనడం నాకిష్టంలేదు) ఎప్పటిలాగే వాటి పనిలో వుండిపోయాయి. ఇద్దరం బయలుదేరాం. ఇపుడే వస్తానని నా భార్యతో చెప్పి, నన్ను ఎగ్జామిన్ చేసిన డాక్టర్ దగ్గరకు వెళ్లాను.

ఆయన్ను ఓ ప్రశ్న అడిగాను. చాలా రోజుల తరువాత నా నుండి బయటకు వచ్చిన మాటలవి. ఒకే ప్రశ్న. 'సో, ఈ కన్నీళ్ల గురించి మీకేమీ తెలీదంటారు, మీరు చదువుకున్న చదువులో వీటికి సంబంధించిన వివరాలేవీ లేవంటారు, అవునా డాక్టర్' అన్నాను. ఆయన ఓ రెండు నిమిషాలు మౌనంగా వుండిపోయాడు. (తను తీవ్రంగా ఆలోచించినట్లు నేను గమనించాను. బహుశా, తను చదివిని చదువును మొత్తంగా గుర్తుకు చేసుకునివుంటాడు) అవునన్నట్లు తలూపాడు. నమస్కారం పెట్టి వచ్చేసాను.


ఇంటికొచ్చేశాం. దాదాపు నా సమస్యనందరూ మరిచిపోయారు. ఎందుకంటే ఎవ్వరి సమస్యలు వాళ్లకున్నాయి. నా భార్య మాత్రం ఓ నెల రోజులు గులిగింది. ఏడ్చింది. అరచింది. నసిగింది. నన్నాడిపోసుకుంది. తనను తాను తిట్టుకుంది. చివరికి నామీద కోపంతో నన్ను వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. నేను నా నీళ్లతో వుండిపోయాను. తను వెళుతుంటే నేనాపలేదు. నాకనిపించింది. ఎక్కడికి వెళ్లినా ఆదే 'మెదడు' కదా. అని...

***

నాతో పాటూ ఆఫీసులో పని చేసే వ్యక్తికి ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పాను. ఇక నేనిప్పటిలో ఆఫీసుకు రాకపోవచ్చునని చెప్పి, ఓ లాంగ్‌లీవ్ కావాలని దరఖాస్తు రాసి ఇచ్చి పంపించాను. ఆశ్చర్యమేమంటే.. తను నావేపు తదేకంగా చూసి, 'నీలో ఏదో మార్పు కనిపిస్తుంది. నీవు అందంగా కనిపిస్తున్నావ్' అని వెళ్లిపోయాడు. నిజమే... ఏదో మార్పు, తప్పక సంభవించిందన్న ఎరుక నాకూ కలిగింది. కానీ పూర్తి ఏకాగ్రత 'నీళ్ల'పై వుంచాను.

నా రోజులు మహత్వపూర్ణంగా గడవసాగాయి. ఉదయాన్నే లేచి, దాదాపు మూడు కిలోమీటర్లు నడిచి ఊరి బయటకు వెళ్లేవాడిని (మా వూరికానుకుని చిన్న కొండ వుంది. సీతరాల గుట్ట అని దానికి పేరు) అక్కడ ఓ బండపై కూర్చుని సూర్యోదయం చూసేవాడిని. ఆ అద్వితీయమయిన అనుభవాన్ని దానిని మాటల్లో వర్ణించలేను. 7 గంటల కల్లా ఇంటికి చేరుకుని, కొంచం అన్నం, పప్పూ వండుకుని స్నానం చేసేసే వాడిని. తరువాత నిశ్శబ్దంగా ఓ మూలన కూర్చునేవాడిని. నీళ్లను గమనిస్తూ. ఆ గమనించడంలో సమయం మాయమయ్యేది.

ఇలా ఓ 6 నెలలు గడచి పోయాయి. నాలో ఏదో అంతర్లీనంగా ఏదో అర్థం కాని ప్రక్రియ, ఒక దివ్య రసాయనిక ప్రక్రియ జరుగుతున్నట్లు, ('జరుగుతున్నట్లు' అనడానికి కారణం, ఏం జరుగుతోందో రూఢిగా చెప్పలేను కనుక) ఒక దివ్యమయిన అనుభవం కలిగింది. నేను 'చూసే స్థితికి' చేరుకున్నాను. నా బాధను, నా ఆనందాన్ని, నా ఆకలిని, నా నిద్రను, నా నడకనూ, నా నవ్వుని, ఆకాశాన్ని, పిట్టల్ని, నాముందు చిన్న బియ్యపు గింజను మోయలేక అవస్థపడుతూ, నడుస్తున్న చీమని.. కదిలే ఆకుల్నీ, అన్నిటినీ చూస్తున్నాను. ఆ చూడడం ద్వారా నాలో ఏదన్నా అనుభూతి కలిగినా, ఆలజడి కలిగినా... వాటినీ చూస్తున్నాను. ఈ చూడడంలో, ఈ సాక్షీ భావంలో, ఏదో ట్రాన్స్‌ఫర్మేషన్ జరగడం మొదలయింది. నేను పూర్ణంగా



ప్రకృతితో మమేకమయ్యాను. నా కన్నీళ్లనబడే ఈ నీళ్లలో తడిసిముద్దయిపోయాను. నాలో ఏం జరిగితే దాన్ని స్వీకరించాను.

ఏదీ నిర్ణయించుకోకుండా, జీవించడం మొదలు పెట్టాను. అంటే, నవ్వాలనిపిస్తే నవ్వడం, ఏడవాలనిపిస్తే ఏడవడం, దుంకాలనిపిస్తే దుంకడం, ఎగరాలనిపిస్తే ఎగరడం, తినాలనిపిస్తే తినడం, నడవాలనిపిస్తే నడవడం, ఇలా వర్తమానంలో వుండడం జరిగేది. భూత భవిష్యత్తులతో సంబంధం పూర్తిగా తెగిపోయింది. వున్నదంతా వర్తమానం లోనే అన్న ఒక మహత్వపూర్ణమయిన ఎరుక కలిగింది. ఇలా వుండగా ఒక రోజు మరొక వింతయిన మార్పు నాలో సంభవించింది.

నేను నిద్ర పోవడానికి కళ్లు మూసుకుంటే... కళ్లు వాటంతట అవే తెరుచుకునేవి. నేను తెరిచేవాడిని కాదు. అవే తెరుచుకునేవి. ఒక్కోసారి, నా శరీరం టపీ మని లేచి కూర్చునేది. నిటారుగా. ఏమిటిది? అనుకునేవాడిని నేను. దానంతటదే లేచి కూర్చోవడం.... ఇలా ఓ నెల రోజులు వింత అయిన మార్పులు చోటుచేసుకున్నాయి. ఓ రెండు గంటల కంటే ఎక్కువ నిద్ర పోయేవాడిని కాదు. అంతకంటే ఎక్కువ పోదామని ప్రయత్నించినా... నా శరీరం నా ప్రమేయం లేకుండానే లేచి కూర్చునేది. ఇదొక విచిత్రమయిన ఊహకందని, అర్థం కాని, వింత అనుభవం.

ఈ మధ్య కాలంలో మా ఆవిడ తరపువాళ్ళు, నా సంగతేంటో కనుక్కుందామని కోపంతో వచ్చే వాళ్లు. కానీ నన్ను చూస్తూనే కరిగిపోయి, అలా చూస్తూ నిలబడిపోయేవాళ్లు. నమస్కరించేవాళ్లు. నేను చూసేవాడిని. చిరునవ్వు నవ్వే వాడిని. వాళ్ల పట్ల నాకు ఎలాంటి ద్వేషబావం లేదు. అదే వారిలో ప్రతిఫలించేది. వాళ్లు నన్ను వదిలి వెళ్లలేక పోయేవాళ్లు.

క్రమబద్ధమయిన జీవన విధానం వల్ల నా శరీరం కాంతివంతమయింది. ఇపుడు నా కన్నీళ్లు నన్ను ఇబ్బంది పెట్టడంలేదు. అవి నా జీవితంలో ఒక భాగమైపోయినాయి.

ఈ క్రమంలో ఒకరోజు మరో వింత సంఘటన చోటుచేసుకుంది. ఏదో పని చేసుకుంటున్న నన్ను ఎవరో లాగి క్రింద కూర్చోబెట్టినట్టనిపించి కూర్చున్నాను. నిటారుగా కూర్చుని అరమోడ్పు కన్నులతో నా కన్నీళ్లను గమనించడం మొదలుపెట్టాను. రెండు చంపలపై కారుతున్న కాదు... లయబద్ధంగా జారుతున్న, నీటి ధారలు, రెండు ఎత్తయిన కొండల మీదనుండి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్న గంగా జమునల్లా కనిపించాయి. అదొక ఆలోచనలు లేని స్థితి. కొన్ని గంటల తరువాత, ఆ ధారలకు అభిముఖంగా నా ప్రయాణం మొదలయింది. నీళ్లను చూస్తున్న నా ఎరుక.. వెనక్కి, అంటే... కన్నీళ్లను పట్టుకుని కళ్ల లోపలికి ప్రయాణం సాగింది.

అలా లోనికి సాగిన నా ప్రయాణం, ఆ కన్నీళ్లు ఎక్కడయితే పుడుతున్నాయో, అక్కడ ఆగింది. అది అన్నిటికీ కేంద్రం. బాధలకీ, ఆనందాలకీ, భయానికీ, భ్రాంతులకీ, అన్నింటికీ అదేమూలం. కానీ ఆశ్చర్యకరంగా అక్కడ అవేవీ వుండవు. అదొక విశాలమయిన శూన్యం. అదొక ఆధారంలేని మూలం, కేంద్రం. మన పరిభాషలో కేంద్రం అంటే.. రెంటి మధ్యలో వుండేది అని, కాని ఈ కేంద్రానికి ఒక తలమంటూ వుండదు. అదెక్కడుంటే అదే కేంద్రం. దాని ఆధారంగానే అంతా నడుస్తుంది. అదిలేకపోతే మరేది లేదు.

దాన్ని చూసిన నేను ఏకకాలంలో ఈ విశ్వాన్ని దర్శించాను. ఈ భూమీ, సూర్యుడూ, నేను, ఆ చెట్లూ, ఆ చీమ.. అన్నీ ఆ కేంద్రం యొక్క ప్రతిబింబాలే అన్న ఎరుక కలిగింది. ఆ క్షణంలో నేను చనిపోబోవడం లేదన్న సత్యాన్ని తెలుసుకున్నాను. కొన్ని లక్షల సంవత్సరాల నుండి నేను పడ్డ ఆవేదన, కన్నీళ్లై ప్రవహించాయి. ఆ స్థితిలో ఎంతసేపు వున్నానో తెలీదు.

ఉరుములు మెరుపులతో వర్షం మొదలయింది. వాన చినుకులు నా శిరస్సును స్పర్శించాయి. కళ్లు తెరచి చూసాను. అంతా ద్యేదీప్యమానంగా వెలిగిపోతోంది. లేచి వానపడ్డంత సేపూ ఆనంద నృత్యం చేసాను. నేను నవ్వుతున్నాను ఆకారణంగా. నేను మళ్లీ తెల్లకాగితమయ్యాను. వాన ఎంతసేపు పడిందో అంతసేపు నృత్యం చేసాను. చివరకు, అలసిపోయి అక్కడే కూలబడ్డాను కళ్లు మూసుకుని.

కాసేపటికి వాన వెలిసింది. ఆకాశం నిర్మలంగా, తెల్లగా వుంది. కళ్లు తెరిచాను. కన్నీళ్లు ఆగిపోయాయి.

ఆ పాత నేను చచ్చిపోయాను. కొత్త జన్మించాను.

పునర్జన్మ.. జీవితం అమృతమయమన్పించింది. నేను మొదట చేసిన పని, నా భార్య దగ్గరకు వెళ్లి నిలబడ్డాను. నన్నే తదేకంగా చూస్తూ వచ్చి గట్టిగా కౌగిలించుకుంది. కూతురు గలగలా నవ్వింది. నా దగ్గరకు పరిగెత్తుకొచ్చి 'ఇపుడు మీరు బాగున్నారు నాన్నా' అంది. పసిదాని బుగ్గలమీద ముద్దు పెట్టుకున్నాను. నేను తనకేమీ చెప్పలేదు. ఆ నవ్వును నేనిప్పుడు అనుభవించాను.

వెళదాం వస్తావా? ఇలాగే రావాలి. అన్నాను. అలాగే వచ్చేసింది. దాదాపు ఓ సంవత్సరం పాటు దేశమంతా తిరిగాం. నేను ప్రేమజంట లాగా. తను ఏమీ అడగలేదు. నేను ఏమీ చెప్పలేదు. నేను నవ్వేవాడిని. తనూ నవ్వేది. ఎక్కడ తిరిగినా.. ఏ వూర్లో వున్నా, సూర్యోదయాన్ని తప్పక చూసేవాడిని. ఈ ప్రయాణంలో చాలా పుస్తకాలు చదివేను.

తిరిగి తిరిగి మళ్లీ మా ఇంటికి చేరాము. నేను మళ్లీ ఉద్యోగంలో చేరాను. ఏదో పెల్లుబికే ఉత్సాహం నన్ను అనుక్షణం వెంటాడేది. దానిలో నేను తడిసి ముద్దయిపోయేవాడిని. ఎక్కడా ఏమీ లేదు. అంతా ఇక్కడే వుంది. ఇపుడే అంతా వుంది.... అన్న పరమసత్యాన్ని దర్శించిన నేను... ప్రతిక్షణాన్ని పరిపూర్ణంగా అనుభవిస్తూ ముందుకు సాగాను. ఈ ప్రపంచంలోని కొందరికయినా ఈ పరమానందాన్ని అందుకునే దారి చూపించాలన్న ఓ సంకల్పం ఉదయించింది.

*

రచయిత సెల్ నెం: **9849213725**



## అనుష్క దేవుడి పిచ్చి...

టాలీవుడ్ జేజమ్మకు దేవుడి పిచ్చి నషాళానికి అంటిందని అంటున్నారు. నెంబర్ వన్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న అనుష్క నోట భగవంతుడి గురించిన మాటలు ఎక్కువయ్యాయట! ఇటీవల అనుష్క ఏం మాట్లాడినా, 'అంతా భగవంతుడి దయ' అంటోందట! తాను ఈనాడు నెంబర్ వన్ పొజిషన్‌కి రావడానికీ, తన సినిమాలు వరస హిట్లు సాధించడానికి దేవుడే కారణం అట! ఎక్కడో యోగా టీచర్‌గా ఉన్న తాను ఈ పొజిషన్‌లో ఉంటానని ఎప్పుడూ ఊహించలేదట! భగవంతుడి దయ వలనే హీరోయిన్ అయిందట, సక్సెస్ సాధించిందట! ఎప్పుడో ఒకసారి భగవంతుడిని తలుచుకుంటే వినసొంపుగా ఉంటుంది కానీ, పాడిన పాటే మళ్ళీ మళ్ళీ పాడేసరికి వినలేక చచ్చిపోతున్నామని టాలీవుడ్, కోలీవుడ్‌లలో పలువురు గొణుక్కుంటున్నారు. అన్నట్లు.... అనుష్కకు ఇటీవల మరొకరి పిచ్చి కూడా పట్టుకుందట! అదే శింబు పిచ్చి. తమిళంలో ఓ సినిమాలో శింబుతో కలిసి నటిస్తున్న అనుష్కకు శింబు పిచ్చిపిచ్చిగా నచ్చేశాడట!